2వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

విశాఖ

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక

ఆగస్టు 2014 వెల రూ. 20/-

- అభివృద్ధికి అవకాశాలు ఎన్నెన్నో...
- మేడ్ ఫర్ ఈచ్ అదర్స్
- చీకటి వెలుగుల్లో కళింగాంధ్ర
- నదీ ప్రస్థానం
- 'బాలి' అమెరికా స్కిట్స్
- ప్రాజెక్ట్ ఆఫ్ 'భగీరథ'



RNI No. APTEL/2012/42810 POSTAL REGISTERED No. VSP-189/2013-2015

# విశాఖ సంస్కృతి

## తెలుగు మాసపత్రిక

సంపుటి : 3 సంచిక : 1 పేజీలు : 60 వెల : రూ. 20/-

డోర్ నెం. 53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13
ఫోన్ నెం. 9603076777, e-mail : visakhasamskruthi2012@gmail.com, Our Website : www.visakhasamskruthi.com

కథాచిత్రాలు : బాలి

## విషయ సూచిక


| | |
|---|---|
| అభివృద్ధికి అవకాశాలు ఎన్నెన్నో... | 6 |
| శ్రీ రామాయణం | 9 |
| కీర్తన ఐపీఎస్ | 12 |
| గురుతులు | 16 |
| మేడ్ ఫర్ ఈచ్ అదర్స్ | 19 |
| చీకటి వెలుగుల్లో కళింగాంధ్ర | 23 |
| రాశిఫలాలు | 28 |
| నదీ ప్రస్తానం | 30 |
| చింతచచ్చినా పులుపు చావలేదు..?? | 34 |
| వినోదవల్లరి | 37 |
| కమనీయమైన కళ-5 | 39 |
| మన ఆధ్యాత్మిక మూలాలు | 42 |
| ఆరోగ్యం | 44 |
| మూమెంట్స్ | 46 |
| 'బాలి' అమెరికా స్కిట్స్ | 48 |
| పర్యాటకం | 50 |
| ప్రాజెక్ట్ ఆఫ్ 'భగీరథ' | 53 |
| సైకాలజీ | 55 |

# ఎందరో మహానుభావులు.. అందరికీ వందనాలు



శిరేల సన్యాసిరావు,
ఎడిటర్

రెండేళ్ల క్రితం సాగరతీరంలో ఓ శుభోదయాన ఉదయించింది "విశాఖ సంస్కృతి" తెలుగు మాస పత్రిక. సద్గురు శ్రీసాయినాధుని దివ్య సన్నిధిలో పురోహితుని వేదమంత్రోచ్చారణల మధ్య మా ఆత్మీయులు మేదూరి ప్రసాదరావు దంపతులు శుభహస్తాలతో ఈ పత్రిక ఆవిష్కరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టపల్లి చలమయ్య గారు తొలి చందాదారునిగా చేరి దిగ్విజయీభవ అంటూ పత్రికను ఆశీర్వదించారు. అలా బెస్తవాడ విశాఖలో ప్రారంభమైన ఈ మాస పత్రిక నేడు సుదూర ప్రాంతాల్లోని తెలుగు ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటోంది. తొలినాళ్లలో ఉత్తరాంధ్రా జిల్లాలకే పరమితమైనప్పటికీ కాలక్రమేణా కోస్తా తీరంతో పాటు రాయలసీమ, తెలంగాణ జిల్లాలకు విస్తరించింది. తొలి వార్షికోత్సవం అనంతరం మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఒడిశా, చత్తీశ్ఘడ్‌ల్లోని తెలుగు ప్రజల ముంగిళ్లకు చేరింది. వారంతా పత్రిక చదివి బాగుందంటూ ఆశీస్సులు అందజేశారు. ఇతర రాష్ట్రాల్లోని తెలుగు పాఠకులు ఇచ్చిన ప్రోత్సాహంతో మరో అడుగు ముందుకు వేయాలని సంకల్పించాం. విదేశాల్లోని తెలుగు ప్రజలకు విశాఖ సంస్కృతి పత్రిక చేరవేస్తే బాగుంటుందని కొంతమంది శ్రేయోభిలాషులు సూచించారు. ఈనేపథ్యంలో అనిల్ అట్లూరి గారి సహకారంతో కినిగె.కామ్ వెబ్‌పోర్టల్ ద్వారా పత్రికను విదేశాల్లోని తెలుగు పాఠకులకు అందుబాటులో ఉంచాం. గూగుల్‌లో సంస్కృతి అనే పదం టైప్ చేస్తే చాలు విశాఖ సంస్కృతి పత్రిక గత నెలలకు సంబంధించిన కవర్ పేజీలు దర్శనమిస్తాయి. కొంతకాలం తర్వాత అంతర్జాలంతో అనుబంధం ఉన్న ప్రతీ ఒక్కరితో 'విశాఖ సంస్కృతి' పత్రిక చదివించాలన్న ఆకాంక్ష మాలో ఏర్పడింది. దీంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో మరో అడుగు ముందుకు వేసి వెబ్‌సైట్ ప్రారంభించాం. మీ అందరి శుభాశీస్సులతో ఉగాది పర్వదినం రోజున ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు గారు తమ స్వహస్తాలతో వెబ్ మ్యాగ్‌జైన్ ప్రారంభించారు. గూగుల్‌లో విశాఖ సంస్కృతి.కామ్ అని టైప్ చేసి క్లిక్ చేస్తే చాలు పత్రిక సాక్షాత్కరిస్తుంది. దీంతో విశాఖ సంస్కృతి మాసపత్రిక దేశ సరిహద్దులు దాటి ఇతర దేశాల్లోని తెలుగు ప్రజలందరికి మరింత చేరువయ్యింది. అంతర్జాలం ద్వారా పత్రికను చదువుతున్న ఎంతోమంది తెలుగువారు విశాఖ సంస్కృతి మాస పత్రిక బాగుందంటూ సంక్షిప్త సందేశాలు ఈ మెయిల్ ద్వారా, మరికొందరు ఫేస్‌బుక్ ద్వారా పంపిస్తూ మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు.

మేం నిర్వహిస్తున్న ఈ అక్షర క్రతువుకు ఎంతోమంది కవులు, రచయితలు, వ్యాసకర్తలు, చిత్రకారులు, కార్టూనిస్టులు తమవంతు సహకారం అందిస్తున్నారు. ప్రముఖ కవులు ఆచార్య ఎన్.గోపి, ఆచార్య ఎండ్లూరి సుధాకర్, అద్దేపల్లి రామ్మోహనరావు, శివారెడ్డి, ప్రముఖ కథా రచయిత కాళీపట్నం రామారావు, డాక్టర్ చింతకింది శ్రీనివాసరావుతో పాటు పలువురు నవలా రచయితలు పత్రిక పురోభివృద్ధి సాధించాలని దీవెనలు అందచేశారు. తెలంగాణా, రాయలసీమ, కోస్తాంధ్రకు చెందిన పలువురు సాహితీ ప్రముఖులు పత్రికను చదివి బాగుందంటూ కితాబిచ్చారు. పాఠకులు, ప్రకటనకర్తలు, పుస్తక విక్రేతలు అందిస్తున్న సహకారం మరువలేనిది, మీ అందరి శుభాశీస్సులే మాకు శ్రీరామరక్ష. అందరూ మహానుభావులే.... అందరికీ మా హృదయపూర్వక వందనాలు.

**విశ్లేషణ**

# పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు ఎన్నెన్నో...




బి. రవి
సీనియర్ జర్నలిస్ట్
9985547700


**న**వ్యాంధ్రప్రదేశ్ ..ఆదాయవనరుల సమీకరణ, ఉపాధి అవకాశాలు పెంపు , ప్రజల ఆర్థిక స్థితి మెరుగుదలకు పర్యాటక రంగంపైనా దృష్టి సారించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధికి కావాల్సినన్ని వనరులు ఉన్నాయి. విభిన్న పర్యాటక రంగాల్ని అభివృద్ధి చేయడానికి అవకాశాలు పుష్కలంగానూ ఉన్నాయి. ఆధ్యాత్మిక, ఆహ్లాద, పర్వతారోహణ, అటవీ ప్రయాణ, నదీ ప్రయాణ, సాహస యాత్ర, సముద్ర తీర సేద, శీతల సేద, అత్యంత శీతల ప్రాంత సేద.. తదితర అంశాలకు సంబంధించి పర్యాటకుల్ని ఆకర్షించేలా ఆయా ప్రాంతాల్లో పర్యాటకాన్ని తగువిధంగా మౌలికవసతులు కల్పించి ప్రోత్సహించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఈ పనులు చేయగల్గితే దక్షణాది రాష్ట్రాల్లో పర్యాటకం అంటే ఆంధ్రప్రదేశ్ ముందుగా గుర్తుస్తుంది. పర్యాటకులు పెరగడం వల్ల రాష్ట్రానికి ఆదాయం పెరగడమే కాక ఆ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగై ప్రజల ఆర్థికస్థితిగతుల్లోనూ గణనీయ మార్పులు సంతరించుకుంటాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకుల్ని ఆకర్షించడానికి విభిన్న ప్రదేశాలున్నాయి. వెలుగులోకి రాని అంశాలు, చారిత్రిక ప్రదేశాలు మరెన్నో ఉన్నాయి. వాటన్నింటిని పర్యాటకులకు పరిచయం చేసేలా మౌలికసదుపాయాలు, విహారానికి తగిన వసతులు కల్పించాల్సి ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటే ఇదో సమస్య కాదు. కావాల్సిందల్లా చిత్తశుద్ధి, ప్రణాళిక, జాప్యం లేకుండా కార్యాచరణకు పూనుకునే వేగం మాత్రమే. రాష్ట్రంలో చూస్తే ఆధ్యాత్మిక పర్యాటన ప్రాంతంగా చిత్తూరు జిల్లాను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయవచ్చు. ఈ జిల్లాలోని తిరుమల ప్రపంచ ప్రఖ్యాత గాంచిన ఆధ్యాత్మిక కేంద్రం. ఇక్కడ కొలువైన వేంకటేశ్వర స్వామి సన్నిధి అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా, కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడికి యాత్రీకులు విపరీతంగా పోటెత్తుతున్నా.. అది తిరుమలకు మాత్రమే పరిమితం అవుతోంది. ఇక్కడికి వచ్చే యాత్రీకులు దర్శించాల్సిన ఆధ్యాత్మిక కేంద్రాలు తిరుపతికి పరిసరాల్లోనే చాలా ఉన్నాయి. తిరుచానూరు (అలిమేలు మంగాపురం)లో శ్రీ పద్మావతి అమ్మవారు కొలువై ఉన్నారు. శ్రీనివాస మంగాపురం, నారాయణవనంలలో కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాలు, నాగలాపురంలో వేదనారాయణ స్వామి ఆలయాలున్నాయి. మహా విష్ణువు రాక్షసుడు సోముడ్ని హతమార్చి వేదాల్ని రక్షించింది నాగలాపురంలో అని అందుకే ఇక్కడ వేదనారాయణ స్వామి మూర్తి వెలసినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఈ ఆలయా లన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యర్యంలోనే ఉన్నాయి. ఇవి కాక కార్వేటినగరాన కృష్ణుని ఆల యం, అప్పలాయగుంటలో ప్రసన్న వేంకటేశ్వరుని ఆలయం కాణిపాకంలో ప్రసిద్ధి చెందిన ప్రమాణాల విఘ్నే శ్వర ఆలయం, శ్రీకాళహస్తిలో వాయులింగే శ్వర ఆలయం తిరుపతిలోనే శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ కోదండ రామ స్వామి, కపిలేశ్వర స్వామి ఆలయాలున్నాయి.

గుడిమల్లం, సురుటపల్లిలో మూర్తి రూప ఈశ్వర ఆలయాలు ఇలా ఎన్నో ప్రసిద్ధ ఆలాయాలు తిరుపతి పరిసర ప్రాంతాలో ఉన్నాయి. వీటన్నింటినీ









సందర్శించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఆర్టీసీ రవాణా ఏర్పాట్లు చేసి ఉన్నా వసతి సౌకర్యాలు ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల్ని ఆకర్షించేలా లేవు. రవాణా సౌకర్యాలు కూడా తగినంతగా లేదు. పర్యాటక శాఖ తిరుమలకు మాత్రం ప్యాకేజి నిర్వహిస్తోంది. ఇలా ఎవరికివారు రవాణా ఏర్పాట్లు చేసి ఉన్నారు కాని సమగ్రంగా అన్ని విభాగాలు సంయుక్తంగా కేటగిరీల వారీ రవాణా, వసతి సౌకర్యాలు కల్పిస్తే ఈ ప్రాంతాలకు యాత్రీకుల పర్యటనలు మరింతగా విస్తృతం అవుతాయి. ఇప్పటిదాకా ఈ ప్రాంతాల పర్యటనకు ప్రయివేట్ టాక్సీలపైనే యాత్రీకులు ఆధారపడుతున్నారు. ఇక ఈ జిల్లాలోనే వేసవి విడిది హార్సిలీ హిల్స్ ఉంది.. పేదల ఊటీగా పేరున్నా అక్కడకి రవాణా సౌకర్యాలు కాని ప్యాకేజీ టూర్లు కాని, వసతి సౌకర్యాల మెరుగు కాని అంతంత మాత్రమే. వీటికి తోడు దట్టమైన అటవీ అందాలు ఆరబోస్తూ జలపాత హొయలు చిందిస్తూ స్వచ్ఛమైన నీటి ప్రవాహ సెలయేరు తో అలరారే తలకోన ఉంది. వరదయ్యపాలెం సమీపాన ఇలాంటి వాతావరణంతోనే సిద్దలయ్యకోన, ఉబ్బలమడుగు ప్రాంతాలుండగా పుత్తూరు సమీపాన కైలాసకోన ఉంది. ఇవి చాలదన్నట్లు కళ్యాణి డ్యామ్ ఉంది. ఆల యాలు కాక మిగిలినవన్నీ అద్భుత రిసార్ట్ ప్రాంతాలే. ఒక్క జిల్లాలోనే ఇన్ని పర్యాటక ప్రదేశాలున్నాయి. వీటన్నింటినీ అన్ని కేటగిరీల వారి బస, రవాణాలకు అనుగుణంగా మౌలికసదుపాయాలు, ఏర్పాట్లు చేస్తే ఈ ప్రాంతాలన్నీ పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షించేవే.

కృష్ణ, ఉబయగోదావరి జిల్లాల్లోనూ పర్యాటక ప్రదేశాలెన్నో ఉన్నాయి. విజయవాడలో కృష్ణా నది మధ్య భవానీ ఐల్యాండ్ ఉంది. పర్యాటక అభివృద్ధికి ఇదో వరం. ఈ ఐలాండ్ అభివృద్ధి ఎదో చేశామ నే రీతిలో ఉంది తప్ప అవసరాలకు తగిన విధంగా లేదు. ఈ ద్వీపాన్ని అభివృద్ధి చేసి బస, విందు వినోదాలు, సమావేశాలకు అనుగుణంగా మార్పుచేస్తే ఇదో మంచి పర్యాటక ప్రాంతంగా నిలుస్తుంది.

ఇక్కడే ప్రసిద్ధి చెందిన కనకదుర్గ ఆలయం, అక్కడికి సమీపానే శ్రీకాకుళంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీకాకుళేంధ్ర మహావిష్ణు ఆలయం ఉంది. ఇక కృష్ణా నది సముద్రంలో కలిసే హంసల దీవి ఉంది. మచిలీపట్నంలో సముద్ర తీరం ఉంది. ఈ రెండింటినీ మంచి పర్యాటక విడిది ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి అవకాశాలున్నాయి. గుంటూరు జిల్లాలో నాగార్జున సాగర్ సమీపాన ఉన్న ఎత్తిపోతల జలపాత ప్రాంతాన్ని రిసార్టుల పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చు. గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో పంచారామాలున్నాయి. ఈ పంచారామాల ఆలయాల సందర్శనకు కార్తీకమాసంలో తప్ప మిగిలిన సమయాల్లో ప్యాకేజి టూర్లను ఆర్టీసీకాని, ప్రయివేట్ ఆపరేటర్లు కాని నిర్వహించడం లేదు. ప.గో జిల్లాలోనే చిన్న తిరుపతిగా పేరుపడిన ద్వారకా తిరుమల ఆలయం ఉంది.

ఉభయగోదావరి జిల్లాల్లో ఉరకలెత్తే గోదావరిలో ప్రయాణం అంటే ఆ ఆహ్లాదమే వేరు. రాజమండ్రి నుంచి బయలుదేరి నది ప్రవాహానికి ఎదురీత ప్రయాణం, చుట్టూ పచ్చదనం , పాపికొండల మధ్య గోదావరి, మధ్యలో ఇసుక తిన్నెల పై వెన్నెల రాత్రి బస, క్యాంప్ ఫైర్ .. ఓహ్ చెప్పనలవికాని ఆనందం, ప్రశాంతత.. ఇందుకు ఇప్పుడు ఉన్న మౌలికసదుపాయాలు అంతంత మాత్రమే.

**విశాఖ సాగరతీర అందాలు, అరకు ఆహ్లాదం**

ఉత్తరాంధ్రకు వస్తే విశాఖ సాగరతీరం, అరకు అందాలు, బొర్రాగుహల సోయగం, భీమిలి తీరం ఆహ్లాద ప్రశాంతత, అక్కడే ఎర్రమట్టి దిబ్బల ప్రకాశం గంగవరం తీరం హోరు, ఏరాడ కొండల్ని ఢీకొనే సముద్ర హొయలు, నాగావళి, వంశధార నదుల సాగర సంగమం తీరం కళింగపట్న ప్రాంతం, సూర్యదేవుడు కొలువైన అరసవెల్లి, ముఖలింగేశ్వరుడు వెలసిన శ్రీ ముఖలింగం, మహావిష్ణువు కొలువుదీరిన శ్రీకూర్మం, రాజుల పౌరుషానికి ప్రతీక బొబ్బిలి, తాటిపూడి జలాశయ విహారం, బౌద్ధ ఆనవాళ్లు ఉన్న తొట్లకొండ, బావికొండ తదితర ప్రాంతాలెన్నో ఉన్నాయి. విశాఖ ఏజెన్సీలో పర్వతారోహణ, అటవీ ప్రయాణం, సాహసయాత్ర తదితర పర్యాటక రంగాలెన్నో అభివృద్ధి చేయవచ్చు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ ఏజెన్సీలోని లంబశింగి ప్రాంతంలో ఉష్ణోగ్రత నాలుగు డిగ్రీలకు అంతకంటే తక్కువకు పడిపోతుంటుంది. ఈ ప్రత్యేకతను ఆస్వాదించడానికి పర్యాటకులు ఎంతో ముచ్చట పడతారు. అయితే ఈ ప్రాంతం గురించి కాని, అక్కడి ఆహ్లాదం గురించి కాని ప్రచారమే లేదు. ఏదో శీతాకాలం వస్తే అక్కడి ఉష్ణోగ్రత గురించి పత్రికల్లో రావడం తప్ప మరేలాంటి గుర్తింపు లేదు. అక్కడ పర్యాటనకు అవసరమైన వసతులు కల్పిస్తే పర్యాటకులు విశేషంగా వచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో తీరం అందాలు మరే తీర ప్రాంతానికి అందనంత అహ్లాదంగా ఉంటా యన్నది తెలియంది కాదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Visakha+Samskruthi+August+2014](http://kinige.com/book/Visakha+Samskruthi+August+2014)**

* * *